ప్రకాశం జిల్లా తేది:08.08.2022

విదేశాలలో ఉపాది కల్పిస్తామని ఆశ చూపి డబ్బు కాజేస్తున్న నకిలీ రిక్రూట్‌మెంట్ ఏజెంట్ల మాటలు నమ్మి మోస పోవద్దు -ప్రకాశం జిల్లా శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

ఈ మధ్య కాలంలో నకిలీ రిక్రూట్మెంట్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో భారతీయ గృహ కార్మికులకు ఆశ చూపి, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మ బలికి వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు కాజేసి చట్ట విరుద్ధంగా కువైట్ కు పంపినట్లు, నకిలీ ఏజెంట్ల వేధింపులు మరియు మోసం గురించి ఫిర్యాదులతో కువైట్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు, వారు తమను భారతదేశానికి తిరిగి రప్పించడానికి భారీ మొత్తంలో నకిలీ ఏజెంట్లు డబ్బు డిమాండ్ చేసినట్లు, అలాగే జనవరి 2022 నుండి ఏప్రిల్ 2022 వరకు కువైట్ ప్రభుత్వం వారు జారీ చేసిన 37,208 వీసాలను పరిశీలించగా, అందులో 10,280 వీసాలు మాత్రమే సరియైన పత్రాలు ఉన్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు పంపిన సర్కులర్ ద్వారా తెలియ పరచినట్లు ప్రకాశం జిల్లా యస్.పి శ్రీమతి మలిక గర్గ్, IPS., గారు ఒక ప్రకటనలో తెలియ చేసినారు, ఇంకా, కోవిడ్-19 తర్వాత ప్రయాణ ఆంక్షలను తొలగించిన తర్వాత కూడా సరైన పత్రాలు లేకుండా ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో పని మనుష్యులను నకిలీ ఏజెంట్లు విదేశాలకు పంపిస్తున్నట్లు తెలిసింది.

ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ ద్వారా రిజిస్టర్ చేయబడిన రిక్రూటింగ్ ఏజెంట్ల ద్వారా మాత్రమే ఇతర దేశాలకు తమ వలస ప్రణాళికలను కొనసాగించు కోవచ్చు అని, మదద్ (madad) పోర్టల్ పై అవగాహన కలిగి యుండి, దాని ద్వారా మీ సమస్యలను సత్వరం పరిష్కరించు కోవచ్చునని, వలస కార్మికులు ఉపాధి వీసా (Employment Visa) పై మాత్రమే విదేశాలకు వెళ్లవచ్చునని తెలిపారు.

అక్రమ రిక్రూట్‌మెంట్ ఏజెంట్ల కార్యకలాపాలపై మీకు ఏదైనా సమాచారం తెలిస్తే, దాని గురించి యస్.బి డి.యస్.పి గారి మొబైల్ నెంబర్. 9121102104 కు తెలియ చేయగలరు, అట్టి వారిపై చట్ట పరం గా కఠిన చర్యలు తీసుకొన గలమని తెలియ చేసినారు.

